కర్నూలు | నంద్యాల
వార్త
26 డిసెంబర్ , 2023 మంగళవారం పేజీలు 4

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన వడ్డెర సంఘం సభ్యులు



బనగానపల్లె,డిసెంబర్25,
ప్రభాతవార్త:

బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన వడ్డెర సంఘం నాయకులు,సభ్యులు,వైసీపీ నాయకులు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,రాష్ట్ర వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి,జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డిలను పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించి కృజ్ఞతలు తెలియజేశారు.ఈ మేరకు గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ గుడి నిర్మాణం కొరకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.10లక్షల నిధులు మంజూరు చేయించిన నందుకు గాను వారు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డితోపాటు గుండం శేషిరెడ్డి,గుండం నాగేశ్వరరెడ్డిలను సత్కరించారు.గుడి నిర్మాణానికి సహకరించిన వారందరికి వడ్డెర సంఘం సభ్యులు కృజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలుకూరు వడ్డెర సంఘం సభ్యులు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో.. టిడిపిదే అధికారం..!

**- టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి**

**కల్లుదేవకుంట(మంత్రాలయం), డిసెంబర్ 25,ప్రభాతవార్త:**

రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీదే అధికారమని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో టిడిపి జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారం చేపట్టిన వెంటనే మహిళలకు, రైతులకు,యువతకు అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించామన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జ్‌లు ఎల్లారెడ్డి, చావడి వెంకటేష్, బిసిసెల్ నియోజకవర్గ అధ్య క్షులు అమర్‌నాథ్‌రెడ్డి, మీడియా కో-ఆర్డినేటర్ విజయరామిరెడ్డి, గ్రామ నాయకులు జగన్నాధ్‌రెడ్డి, రాగన్న, భీమయ్య, అబ్రహం, యోబు, అబ్దుల్, గోపాల్, హనుమంతు, తిక్కయ్య,కేసన్న,వట్టెప్ప నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# గజగజ.. వణుకుతున్న జనం..!



- పెరిగిన చలి తీవ్రత
- ఉదయం 10 గంటల వరకు వదలని చల్లదనం
- సీజనల్ వ్యాధులతో జాగ్రత్త అంటున్న వైద్యులు

**కర్నూలు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**
క్రమంగా చలి తీవ్రత పెరుగుతోంది. మొన్నటి వరకు వర్షాలతో చలి తక్కువగా ఉన్నా.. తాజాగా పెరుగుతోంది. నైట్ కాకుండా డే టైమ్ లో కూడా ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. వచ్చే మూడు రోజుల్లో కూడా రాష్ట్రంలో చలి పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. చలి పెరగడంతో వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ చలి తీవ్రత ఎక్కువగా ఉంది. సాధారణంగా డిసెంబర్, జనవరిలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఇటు దక్షిణ తెలంగాణలో కూడా ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. రానున్న రెండు రోజులలో జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ అధికారులు పేర్కొంచున్నారు. చాలా ప్రాంతాల్లో పొగ మంచు కురుస్తోంది. దీంతో చలి తీవ్రత పెరుగుతోంది. రెండురోజులపాటు దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. రాయలసీమలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఏపీ కంటే తెలంగాణలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పెరుగుతున్న చలి నేపథ్యంలో వృద్ధులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

• వివరాలు 2లో

తెలుగు రాష్ట్రాల్లో గత వారం రోజులుగా చలితీవ్రత బాగా పెరిగింది. ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా చలి వణికిస్తోంది. బయటకు వెళ్లాలంటేనే హడలెత్తిస్తోంది. ఉదయం 10 గంటలైనా చలిమాత్రం తగ్గడం లేదు. కొన్ని రోజులుగా అన్ని జిల్లాల్లో చలి పంజా విసురుతోంది. దీంతో ప్రజలు గజ గజ వణికిపోతున్నారు. చలికి తోడు గాలులు కూడా వీస్తుండడంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గత ఐదు రోజులుగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. ఉదయం 8,9 గంటల తర్వాతే ప్రజలు బయటకు వస్తున్నారు. రాత్రి కూడా 8,9 గంటల తర్వాత ఇంటి నుంచి బయటకు రావడం లేదు. తెల్లవారుజామున విధులు నిర్వర్తించే పారిశుద్ధ్య కార్మికులు, పాలు సరఫరా చేసే వారు పెరిగిన చలితో ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలు, వృద్ధులు అవస్థలు పడుతున్నారు. పొగమంచు కమ్మేయడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. జిల్లాల్లో నాలుగు రోజులుగా ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా.. 2 నుంచి 3 డిగ్రీల వరకు తగ్గాయి. దీంతో జిల్లాలో చలి తీవ్రత పెరుగుతోంది. కాగా, చలి తీవ్రత ఒక్కసారిగా పెరగడంతో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు రక్షణ లేకుండా చలిలో బయటకు వెళ్తే.. శ్వాసకోశ సంబంధిత వ్యాధులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## ఎమ్మెల్యే శిల్పా చొరవతో.. ఆర్థిక సహాయం..!



**వెలుగోడు,డిసెంబర 25,ప్రభాతవార్త:**
ఇటీవలే వెలుగోడుకు చెందిన సయ్యద్ అక్రమ్, వసీం అనే ఇద్దరు యువకులు బండి ఆత్మకూరు మండలం పార్నపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. దీనిపై శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చొరవ తీసుకొని సంభంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి వసీంకు రూ.60వేలు, సయ్యద్ అక్రమ్‌కు రూ.50వేలు ఇప్పించారు. వాటిని సోమవారం ఎమ్మెల్యే చేతులమీదుగా వారికి అందజేయడంతో వారు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## నగరంలో పలుచోట్ల ఘనంగా బిజెపి జెండా ఆవిష్కరణ.

: బిజెపిహొ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుహొ నగరూరుహొ రాఘవేంద్ర.



**కర్నూలు విద్య డిసెంబర్ 25 ప్రభాతవార్త**
నేడు గౌరవ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి గారి జయంతి సందర్భంగా స్థానిక కర్నూలు రైల్వే స్టేషన్ తో పాటు రోడ్ నెంబర్ 4 వెంకటరమణ కాలనీ, సీతారాం నగర్ ఆటో స్టాండ్, కొత్త బస్టాండు, పాత బస్టాండు, వినాయక ఘాటు నందు నగరూరు రాఘవేంద్ర, బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు కలిసి అంగరంగ వైభవంగా జెండాను ఆవిష్కరించారు. రాబోయే రోజుల్లో మిగతా 33 వార్డుల్లో 33 జెండాలు ఘనంగా ఎగరవేస్తామని చెప్పారు. కాగా కేంద్ర అందించే పథకాలన్నీ ఇంటింటికి వెళ్లి వివరిస్తానని ఆయన తెలిపారు.

# ఓటరు జాబితా సవరణలు పూర్తి చేయండి - జిల్లా కలెక్టర్ డా.సృజన

**కర్నూలు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**
ఓటర్ జాబితా సవరణకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలను ఆదేశించారు. సోమవారం ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, నోడల్ ఆఫీసర్‌లతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫార్మ్స్ ఈరోజు రాత్రి లోపు డిస్పోజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఫోటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ ను కూడా వెరిఫై చేసి పూర్తి స్థాయిలో పరిష్కరించాలన్నారు... అలాగే చనిపోయిన ఓటర్లు, అనామోలిస్ లాంటివి లేవని సర్టిఫై చేసి ఇవ్వాలని



కలెక్టర్ ఈఆర్‌వోలను ఆదేశించారు. అన్ని నియోజక వర్గాల ఈ ఆర్ వో లతో కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే నోడల్ ఆఫీసర్ లకు కేటాయించిన విధులపై అవగాహన తెచ్చుకోవాలని సూచించారు..మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ కి సంబంధించిన నోడల్ అధికారులు డిఆర్ఓ తో సమన్వయం చేసుకొని డేటా ఎంట్రీ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. రాయల సీమ యూనివర్సిటీ లో స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్లకు నియమ నిబంధనల కు అనుగుణంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు.. ఆర్డీఓ, పోలీస్ నోడల్ ఆఫీసర్, తహసీల్దార్ లతో కలిసి విజిట్ చేయాలని, చివర్లో తాను, ఎస్పీ కలిసి వాటిని పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.. 8 నియోజకవర్గాలకు గాను అసెంబ్లీ, పార్లమెంట్ కౌంటింగ్ సెంటర్లు వేరువేరుగా ఏర్పాటు చేయాలని, ఒక్కొక నియోజకవర్గానికి 4 రూములు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.. అదేవిధంగా ప్రతి నియోజకవర్గానికి అదనంగా రెండు రూములు కూడా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అవి కాక ఎలక్షన్ అబ్జర్వర్లకు రెండు రూములు, పార్లమెంట్ కి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కౌంటింగ్ కు ఒక రూము ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ నోడల్ అధికారులను ఆదేశించారు..స్వీప్, పోస్టల్ బ్యాలెట్ తదితర నోడల్ అధికారులు కూడా వారికి కేటాయించిన విధులను మొదలు పెట్టాలని, శుక్ర లేదా శనివారాలలో నోడల్ అధికారులతో సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు..సమావేశంలో కర్నూల్ మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్, జడ్పీ సీఈవో నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## షాదీఖానాకు.. రాజకీయ గ్రహణం..!

- : కమిటి ఏర్పాటులో నేతల జోక్యం
- : పాతకమిటి స్థానంలో కొత్తకమిటి
- : అనుచరులకు కమిటిలో స్థానం
- : ముస్లీంల మధ్య చిచ్చురేపుతున్న.. నేతల జోక్యం

2లో

**ప్యాపిలి ప్రభాతవార్త:**
కవితకు కాదేది కనర్హం అన్న చందాన రాజకీయనేతలు కూడ వచ్చిన ప్రతి అవకాశాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారు. కులమతాలకు అతీతంగా పని చేస్తామని చెప్పుతున్న నాయకులు మాత్రం మత సంబంధమైన కమిటిలలో కూడ జోక్యం చేసుకుని వివాదాలు సృష్టిస్తున్నారు. అధికారంలో ఉంటే చాలు ఎక్కడ లేని అహంకారంతో ప్రతి విషయాన్ని రచ్చ చేయడం నాయకులకు పరిపాటిగా మారింది. ముస్లీం మైనార్టీలు, ప్రజలు శుభకార్యాలను నిర్వహణ కోసం కళ్యాణ మండపాలు, షాదీఖానాలను ఏర్పాటు చేస్తారు. కళ్యాణ మండపాలు ప్రవేటు వ్యక్తులు పెట్టుబడి పెట్టి నిర్వహిస్తారు. టిటిడి కళ్యాణ మండపాలలో మాత్రమే టిటిడి భాగస్వామిగా ఉంటుంది. అయితే ముస్లీంల కోసం ప్రభుత్వమే ప్రతి మండలంలో షాదీఖానాను నిర్మిస్తుంది. వాటి నిర్వహణ కోసం కమిటిలను ఏర్పాటు చేసి పర్యవేక్షణాధికారిని నియమిస్తుంది. అంతవరకు బాగానే ఉన్నప్పటికి కమిటిల ఏర్పాటులో మాత్రం మతలబులు ఉంటాయి. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న డోన్ నియోజకవర్గంలో అతి పెద్ద మండల కేంద్రమైన ప్యాపిలిలో షాదీఖానా రాజకీయం రసవత్తరంగా సాగుతోంది.


## తెలుగుదేశం పార్టీకి.. పెరుగుతున్న ప్రజాదరణ..!

- : భారీ చేరికలతో ఉపందుకున్న ఉత్సహాం
- : మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా సమక్షంలో కొనసాగుతున్న సరికొత్త రాజకీయాలు
- : నియోజకవర్గంలో ఊరురా జననీరాజనంతో పార్టీలో చేరికలు

**ఆత్మకూరు డిసెంబర్25,ప్రభాతవార్త:**
మరో రెండు నెలలో రాష్ట్రంలో ఎన్నికల వాతవరణం నెలకొంటున్న నేపధ్యంలో నియోజకవర్గంలో రంగులు మారుతున్న రాజకీయం ప్రారంభమైందని చెప్పవచ్చు. అధికార పార్టీలో అసంతృప్తి, అసమతి ఉండడంతో వైసిపి పార్టీని వీడి టిడిపి పార్టీలో భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. ఇదే ఊపులో తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సమక్షంలో ఊరురా జననీరాజనంతో పార్టీలో చేరికలు అధికంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం నియోజకవర్గం లో రోజు ఒక రాజకీయం మారుతున్న నేపధ్యంలో త్వరలోనే వైసిపికి భారీ షాక్ తగిలే విదంగా పార్టీలో రంగులు మారుతున్న రాజకీయం మొదలైందని చెప్పవచ్చు. నియోజకవర్గంలో ప్రజాదరణ పోందుతూ రాజకీయంగా ముందుకు వెళ్తున్న మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ప్రజలు పార్టీలో చేరికలు చేరేం దుకు ఉత్స హాంతో ముందుకు వెళ్తున్నారు. గత రెండు రోజుల క్రితం ఆత్మకూరు మండలం, కురుకుంద గ్రామం లో మాజీ సర్పంచ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు నూర్ మహ్మద్ (బాబు) ఆధ్వర్యంలో దాదాపుగా 200ల కుటుంబాలు వైసిపి పార్టీనీ వీడి టిడిపి పార్టీలో చేరికలు కొనసాగాయి. ఇదే తరహాలోనే నియోజకవర్గంలో మరో మండలంలో 100 కుటుంబాలు టిడిపి పార్టీలో చేరికలు కొనసాగించాయి. అతి త్వరలోనే నియోజకవర్గంలో ఉహించని రాజకీయం మరో కొత్త మలుపు తిరుగుతుందని చెప్పవచ్చు. ఓటరుల నాడి పట్టుకునే విదంగా మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తనదైన శైలిలో నియోజకవర్గంలో రాజకీయాలను కొనసాగిస్తున్నారు.



## శ్రీమఠానికి వెండిదీపాలు విరాళం




**మంత్రాలయం,డిసెంబర్ 25,ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి చంద్రికా గోకుల్ అనే కర్ణాటక భక్తులు వెండి దీపాలను విరాళంగా అందించినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు. వెంకటేష్‌జోషిలు సోమవారం విలేకరులకు తెలిపారు.సుమారు ఐదు కెజీల వెండితో ఈ వెండి దీపాలను తయారు చేయించినట్లు వారు పేర్కొన్నారు.వెండిదీపాలను సమర్పించిన భక్తులను పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల,పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## శ్రీ యాగంటి ఉమామహేశ్వర్లకు పల్లకిసేవ..!

**బనగానపల్లె,డిసెంబర్25,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు సోమవారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శాస్రోక్తంగా,వైభవోపేతంగా పల్లకి మహోత్స వాన్ని నిర్వహించారు.ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం స్వామిఅమ్మవార్ల ఉత్స వమూర్తులను అందంగా అలంకరించి పల్లకిలో కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపు చేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో పల్లకిసేవ మహోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు.పల్లకిసేవ అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అర్చకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి,చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,పాతపాడు సర్పంచ్ బెదదల మహేశ్వరరెడ్డి,ఆలయ అర్చకులు మహేష్ శర్మ,సత్యనారాయణ శర్మ,లోకనాథ్ శర్మ,చిన్న,దేవుడు,రాఘవేంద్ర శర్మ,ప్రవీణ్ శర్మ,ఆలయ సిబ్బంది రమేష్,ప్రసాద్,భక్తులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..



**మిడుతూరు, డిసెంబర్25, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన మిడుతూరు-నందికొట్కూరు గ్రామాల మధ్య నున్నపప్పుల బట్టి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బేతంచెర్ల మండలం ముద్దవరం గ్రామానికి చెందిన అయ్యస్వాములు (36) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు మిడుతూరు నుంచి తన ద్విచక్ర వాహనంపై నందికొట్కూరు వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనంతో ఎదురు ఎదురుగా రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మిడుతూరు వైపు నుంచి ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న అయ్యస్వాములు మృతిచెందగా, నందికొట్కూరు వైపు నుంచి ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా, మిడుతూరు సర్వజన వైద్యశాలలో బాధితులకు ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## రాజన్నకు దండలు వేయడంకాదు.. రాజన్న కాలనీ దుస్థితి చూడండి..!

**నంద్యాల, హస్పటల ,డిశంబరు 25,ప్రభాతవార్త**
రాజన్న రాజ్యం అ ంటు అయన విగ్రహాలు ప్రతి నాయకుడు దండలు వేయడం కాదు అయన పేరుతో ఉన్న కాలనీలో మౌలిక సౌకర్యాలు ఒక్క చూసి అలోచించాలని వైయస్ నగరు కాలనీ వాసులు అంటున్నారు.నంద్యాల పట్టణశివారులో వైయస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలకు స్థలాలు ఇచ్చి గృహాలు నిర్మాణము చేపట్టారు. అనంతరము రాష్ట్ర విడి పోవడము జరిగింది.అటు తర్వాత రాష్ట్ర తెలుగు దేశం అదికారము చేపట్టింది. అనంతరము 2019లో రాజన్న కుమారుడు జగన్ ముఖ్య మంత్రిగా ఎన్నికై దాదాపు 5సంవత్సరాలు పూర్తి కూడా కావచ్చుచున్నది.కాని అయన తండ్రి పేరుమీద ఎన్నో పథకాలు, చేపట్టుతున్నారు. అయితే అ పథకాలు లబ్దిపొందిన లబ్దిదారులు వాటిని పొందిన మరుక్షణ మరచి పోతారు కాని అయన పేరు మీద ఉన్న కాలనీలల్లో మౌలి సదుపాయాలు చేస్తే అవి చిరకాల ం నిలుస్తాయి. అందులో కాని వైయస్ నగరులో చిన్న పాటి అబివృద్ధి కూడా జరుగు లేదనే విమర్శలున్నాయి. మరి మీరు మీ తండ్రి పేరుమీద చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంత కాలము నిలుస్తాయో మీకే ఎరుక కావున మీ పదవి కాలము ముగిసేలోపు వైయస్ నగరులోని రోడ్డు వెంట కాస్త మట్టి అయిన వేసి మీ తండ్రి వల్ల మీకు వచ్చిన పదవికి సార్థకత చేకూర్చాలని కాలనీవాసులు కోరుతున్నారు.



# కోడుమూరులో భగవద్గీత జయంతి ఉత్సవాలు

- అలరించిన హరిరామ సంకీర్తనలు
- భక్తులకు భగవద్గీత జపమాల, పుస్తకాలు పంపిణీ





**కోడుమూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** స్థానిన శ్రీరాముల దేవాలయ సన్నిధిలో సోమవారం భగవద్గీత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు తిరుపతి ఇస్కాన్, కర్నూలు ఇస్కాన్ ప్రభువులు హాజర య్యారు. ఈ ఉత్సవ కార్యక్రమాలను తిలకిం చేందుకు కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాల నుంచి శ్రీరామ భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా తిరుపతి, ఇస్కాన్ నుంచి వచ్చిన హేమ హరిప్రభు, రాజప్రభు, రఘునందన్ సేవక్, వైష్ణవ కృపదాస్ ప్రభువులు హరే క్రిష్ణ, హరేరామ సంకీర్తనలు, జమమాల ఆవశ్యకృతలు, భగవద్గీత ప్రవచనాల గురించి భక్తులకు వివరించారు. అనంతరం హరే క్రిష్ణ హరే క్రిష్ణ హరే హరే , హరే రామ హరే రామ రామ రామ హరే హరే అనే జపమాలను భక్తులచే 108 సార్లు పలకిరించారు. ప్రతి ఒక్కరు నిత్యం హరి రామ సూక్తులను పలికరించే అలవాట్లు చేసుకోవాలని, ఇలా చేయడం వల్ల భక్తులకు అన్ని విధాల మేలు జరుగుతుందని ఇస్కాన్ ప్రభువులు ఉద్బోదించారు. అనంతరం కోడుమూరు ఇస్కాన్ ప్రభువులు సీతామలక్ష్మి, మద్దిలేటిలు భక్తులకు భగవద్గీత పుస్తకాలతో పాటు 200 మందికి జపమాలలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ దంపతులకు ఇస్కాన్ ప్రభువులు శాలువ కప్పి పూలమాలలతో సన్మానం చేశారు. కోడుమూరుకు చెందిన మద్దిలేటి సారథ్యంలో భగవద్గీత ప్రవచనాలను భక్తులకు అలరించే విధంగా చేయడంతో ఇక్కడి వారంతా ఈ ప్రవచనాలను ఎంతో ఓపికగా విని పారవశ్యం అయ్యారు. అనంతరం స్థానిక చెన్నమ మ్రదాస్ భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## పండగ రోజు పట్టువీడని అంగన్‌వాడీలు



**మిడుతూరు, డిసెంబర్25, ప్రభాతవార్త;** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న సమ్మె సోమవారానికి 14వ రోజు కూడా కొనసాగించారు. సమ్మె శిబిరంలో క్రిస్మస్ పండగ కేకు కట్ చేసి ప్రభువును ప్రార్థిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించి తమ సమస్యలను పరిష్కరించేవిధంగా చూడాలని వేడుకు న్నారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి పకీర్‌సాహెబ్, సీఐటీయూ జిల్లా నాయకులు జి.నాగమణి, సీఐటీయూ మండల నాయకులు వెంకటశివుడు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు ప్టించుకోక పోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. అంగన్‌వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరిం చాలని, లేనిపక్షంలో పిల్లలు, లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీలు డి.రాధిక, జయమ్మ, డి.నారాయ ణమ్మ, వేణమ్మ, కె.రాధిక, భాగ్యమ్మ, గౌతమి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించేంతవరకు పోరాటం ఆగదు



**చాగలమర్రి, డిసెంబర్25, ప్రభాతవార్త:** అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించేంతవరకు తమ పోరాటం ఆగదని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్, ఏఐటీయుసీ, సీఐటీయు నాయకురాళ్లు హెచ్చరించారు. సోమవారం చాగలమర్రి మండలంలోని కలుగొట్లపల్లె గ్రామ సమీపంలో గల వక్కిలేరువాగులో అంగన్‌వాడీ కార్యకర్తలు మానవహారంగా ఏర్పడి నినాదాలు చేస్తూ వినూత్నరీతిలో జలదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికి పైగా 14రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం కొంచెం కూడా స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. శ్రామిక మహిళల పై కక్షసాధింపు ధోరణితో వ్యవహరించడం మంచిదికాదన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయుసీ రాష్ట్ర కార్యదర్శి గుత్తి నరసింహులు, ఏఐటీయుసీ, సీఐటీయు నాయకురాళ్లు వహీదా, సుజాత, ఇందుమతి, అసనమ్మ, రహమాత్, గుర్రమ్మ, మేరీ, జ్యోతి, గౌరి, సంజమ్మ, రజిని, వివిధ గ్రామాల అంగన్ వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**చాగలమర్రి, డిసెంబర్25, ప్రభాతవార్త:** మండలంలోని చాగలమర్రి, పెద్దబోధనం, బ్రాహ్మణపల్లె, చిన్నబోధనం, నేలంపాడు, మద్దురు, గొడిగనూరు, తోడేళ్లపల్లె, ముత్యాలపాడు, చిన్నవంగలి, జ్ఞానాపురం గ్రామాలతోపాటు వివిధ గ్రామాల చర్చిల్లో క్రీస్తు జననం(క్రిస్మస్) పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో సోమవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చిలను వివిధ రంగుల దీపాలతో అలంకరించి ఏసుక్రీస్తు పుట్టుక అయిన పశువుల పాకను చర్చి ఆవరణంలో గుర్తులుగా ఏర్పాటు చేయడం జరిగింది. తెల్లవారుజాము నుండి చర్చిల్లో క్రిస్మస్ సందేశంతోపాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చి ఫాదర్ రెవరేండ్ జి.వి.చంద్రశేఖర్‌రావు, సంపత్ కుమార్, సంజీవరాయి, చిరంజీవి, జాన్ ప్రభాకర్‌లతోపాటు ఆర్‌సీఎం, మార్తోమా, ఇతర ప్రైవేట్ చర్చిల్లో ఈ పండుగ సందేశాన్ని అందించారు. క్రీస్తు జననంతోనే ప్రపంచ జనాభా లెక్కపెట్టడం జరిగిందని అందుకే క్రీస్తు శకంగా మారిందని తెలిపారు. ఏసుక్రీస్తు జననం ఎంతో అద్భుతమని ఆయన సంతోషం, సమాధానం, శాంతి పంచిపెట్టడం జరిగిందని ఏసుక్రీస్తు బోధనలు విన్న ప్రతిఒక్కరు మంచి మార్గంలో నడిచి ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందుతున్నరన్నారు. క్రీస్తు జననం కులమతాలకు అతీతంగా ప్రపంచ దేశాల్లోనే ఎక్కువగా పండుగను జరుపుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేసి ఇంటింటికి శుభవచనం తెలుపుతూ ప్రదర్శనలు చేయడం జరిగింది.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కొత్తపల్లి, డిసెంబర్25, ప్రభాతవార్త :** మండలంలో క్రిస్టియన్ సోదరులు క్రిస్మస్ వేడుకలను ఆదివారం అర్ధరాత్రి నుంచి ఘనంగా నిర్వహి ంచుకున్నారు. మండలంలోని అన్ని చర్చిలలో ఆయా ఫాస్టర్ల ఆధ్వర్యంలో క్రిస్టియన్ సోదరులు ఏసుక్రీస్తు రాకకోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. ఎదురుపాడు గ్రామంలో పాస్టర్ జోసెఫ్ ఆధ్వర్యంలో యువకులు గ్రామంలో శిలువను ఉరేగించారు. అనంతరం చిన్నరులకు ఆటలపోటిలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు గ్రామ సర్పంచి రహ్మంతుల్లా చేతులమీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సంఘపెద్దలు వెంకటేశ్వర్లు, శంకర్, నాగరాజు, రమేష్, యువకులు బాలయేసు, సురేష్, రాజు, సత్యాలు, పుల్లయ్య, సంతోష్ కుమార్, బాలయ్య, శివానంద తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయానికి లక్ష విరాళం



**బనగానపల్లెరూరల్, డిసెంబర్25, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామం లో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయానికి వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు పట్టణానికి చెందిన డాక్టర్ టంగుటూరు రాజశేఖర్‌రెడ్డి వారి సతీమణి స్రవంతి వారి కుమారుడు షణ్ముశ్రీ రుద్రాన్ష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు టంగుటూరు పెద్దమ్మ తల్లి మీద ఉన్న భక్తితో ఆలయ అభివృద్ధి కొరకు తమ వంతుగా రూ.1,00,016 లు నగదును విరాళంగా సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం దాత కుటుంబ సభ్యులచే ఆలయ కమిటీ సభ్యులు శ్రీ పెద్దమ్మ తల్లికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. దాత కుటుంబ సభ్యుల పై ఆ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ మరొకసారి ఆలయ కమిటీ తరుపున దాత కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**హొళగుంద, డిసెంబరు 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. హొళగుంద పెనుయేలు ప్రార్థన మందిరంలో ఫాస్టర్ సువర్ణరాజు క్రిస్మస్ సందర్భంగా స్పెషల్ స్పీకర్‌గా వాఖ్యపరిచయ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోహాను యొద్దకు యేసు బాప్తీస్మము పొందడానికి వచ్చాడని తన యొద్దకు బాప్తీస్మము పొందడానికి వచ్చిన యేసును చూసిన యోహాను తనకు యేసునే బాప్తిస్మమిమ్మని అడిగితే యేసు ఇప్పటికి నీతి నెరవేరునట్లుగా తనకు యోహానునే బాప్తిస్మమిమ్మని అడిగాడు. యేసు బాప్తీస్మము పొంది నీటి నుండి లేచినప్పుడు ఆకాశము తెరుచుకుని దేవుని ఆత్మ పావురము వలే దిగి వచ్చిందన్నారు. ఇతను నా ప్రియ కుమారుడని ఇతని యందు నేనానందించుచున్నాను అని పరలోకము నుండి ఒక స్వరము వినబడిందని మత్తయి సువార్తలో కనిపిస్తుందన్నారు.

## దేశం మెచ్చిన నేత అటల్ బిహార్ వాజ్‌పేయి



**వెలుగోడు, డిసెంబర్ 25, ప్రభాతవాఅర్త:** భారతరత్న మాజీ ప్రధాన మంత్రి స్వేర్గీయ అటల్ బిహార్ వాజ్‌పేయి దేశం మెచ్చిన నాయకుడని వెలుగోడు మండల బిజెపి అధ్యక్షుడు పోతుల రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక కార్యాలయంలో వాజ్‌పేయి 99వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా బిజెపి నంద్యాల జిల్లా కార్యదర్శి ప్రతాప్‌ఆచారి మాట్లాడుతు వాజ్‌పేయి ఆజాతశత్రువుగా పేరు పొందిన గొప్ప మహానీయుడని, ఆనాడు దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో ధైర్యంగా ప్రధాని భాధ్యయతలు చేపట్టి కార్గిల్ యుద్దంలో విజయం సాధించి దేశ సమైఖ్యతకు దేశ భద్రతకు గొప్ప నమ్మకాన్ని కల్పించాడన్నారు. జాతీయ రహదారుల విస్తరణ చేశాడని, ప్రధాన మంత్రి సడక్ యోజన కార్యక్రమాన్ని అలాగే అంత్యోదయ పథకం ద్వారా పేద ప్రజలకు అండగా నిలిచారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమలో బిజెపి యువనాయకుడు తిరుపాల్ నాయక్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యాక్షుడు లబ్బి మధుశేఖర్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎదురుపాడు గ్రామానికి చేరిన అయోధ్య రామ అక్షింతలు



**కొత్తపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామానికి అయోధ్య రామయ్య అక్షింతలు చేరుకోవడంతో ఆలయ అర్చకులు హరిక్రిష్ణ ఆధ్వర్యంలో స్వామివారి అక్షింతలు ఉన్న బిందెలను గ్రామ సరిహద్దు నుండి భాజభజంత్రీలతో గ్రామంలో ఊరేగింపు చేసి ఆలయానికి చేర్చారు. ఆలయంలో సాంప్రదాయ పూజల అనంతరం మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి ఇంటికి అయోధ్యరామయ్య అక్షింతలు చేర్చడం జరుగుతుందని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

## సమ్మె శిబిరంలోనే అంగన్వాడీలు క్రిస్మస్ వేడుకలు



**నందికొట్కూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** తమ సమస్యలను పరిష్కారించాలని గత 14 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న క్రిస్మస్ పండుగ రోజు సమ్మెలో పాల్గొని శిబిరంలోనే సోమవారం కేక్ కట్‌చేసి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు, అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతు 14రోజులుగా మీరు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుండి సమాధానం రావడంలేదని, ఎన్నికల పర్యటనలో వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి తెలంగాణ కంటే అధికంగా అంగన్వాడీలకు ఎక్కువ వేతనాలు ఇచ్చి వారి సమస్యలు పరిష్కారిస్తానని హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదని కనీస వేతనం రూ,26వేలు, గ్రాట్యూటితో పాటు ఇతర సమస్యలు పరిష్కారించేంత వరకు సమ్మెలో పాల్గొంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.నాగేశ్వరరావు, గోపాలక్రిష్ణ, కొంగర వేంకటేశ్వర్లు, అంగన్వాడీ వర్కర్స్ నాయకులు మధార్‌బీ, ఉమాదేవి, వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి, హారిత, అరుణమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చంద్రబాబునాయుడుకే సాధ్యం



**కొత్తపల్లి, డిసెంబర్ 26, భ్రాతవార్త:** ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం టిడిప జాతీయ అధ్యక్షులు మాజీ మంత్రి నారాచంద్రబాబునాయుడుకే సాధ్య మవుతందని టిడిపి మండల కన్వీనర్ ఏ.నారపురెడ్డి తెలిపారు. సోమవారం టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గువ్వలకుంట్ల, బండినేనిపాలెం, పాలెంచెరువు, వీరాపురం, కపిలేశ్వరం గ్రామాలలో భవిషత్తుకు బాబు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా టిడిపి నాయకులెఉ టిడిపి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు ఇంటింటికి తిరిగి వివరించి తెలుగుదేశం పార్టీని ఆదరించి 2024లో గెలిపించాలని కోరారు. యూనిట్ ఇన్‌చార్జ్ మాదుగుల శేఖర్, లింగన్న, పోత నారాయణ, జానకిరాముడు, శ్రీనువాసులు, రాజశేఖర్‌రెడ్డి, రామిరెడ్డి, వేంకటేశ్వర్లు, నరసింహ్ములు తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరులో ఘనంగా క్రిస్‌మస్ పండుగ వేడుకలు

**కోడుమూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా జరిగే మేరీ క్రిస్‌మస్ పర్వదిన పండుగ వేడుకలు సోమవారం కోడుమూరు మండలంలో ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాలల్లో వెలసిన చర్చిల దగ్గర క్రైస్తవులు భక్తి శ్రద్దలతో ప్రార్థనలు జరిపారు. మండలంలోని లద్దగిరి, అమడగుంట్ల, ప్యాలకుర్తి, పులకుర్తి, కల్లపారి, వర్కూరు, క్రిష్ణాపురం, వెంకటగిరి గ్రామాల్లో క్రిస్‌మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కోడుమూరు పట్టణంలో ఎబిఎం చర్చిలో క్రిస్‌మస్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో ఆటల పోటీలను నిర్వహించారు. పోటీలల్లో గెలపొందిన విజేతలకు దాతలు నగదు పురస్కారాలను అందజేశారు. ఈ వేడుకలను పురస్కరించుకొని మండలంలో గత వారం రోజుల నుంచే మినీ క్రిస్‌మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. అంతే గాక ఆయా చర్చిలను ఎంతో అందంగా ఉండేందుకు విద్యుత్ ద్వీపాలతో ప్రత్యేక ఆకర్షనగా అలంకరించారు.

## తేదేపా అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

- రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్25, ప్రభాతవార్త:** తేదేపా అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగడంతోపాటు రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని దస్తగిరిస్వామి, ఖాజీవాడ ఏరియాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో బీసీ ఇందిరారెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగానే ఆమె ఇంటింటికి తిరుగుతూ తేదేపా ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి వాటి ప్రయోజనాలను తెలియజేశారు. ఈ ఆరు గ్యారెంటీ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.1.22లక్షల లబ్ది చేకూరుతుందని ఆమె ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ ఈ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టాక అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే రాష్ట్రంలో ఎక్కడా కూడా అభివృద్ధి జరగలేదన్నారు. అదే విధంగా అనేక పరిశ్రమలు మూతపడడంతో యువతకు ఉపాధి అవకాశాలు కూడా లేకుండాపోయాయన్నారు. అలాగే ఈ వైకాపా ప్రభుత్వం రైతులను ఆదుకోకుండా గాలికి వదిలేసిందన్నారు. అలాగే పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, ఆర్టీసీ చార్జీలు, వంట గ్యాస్ సిలిండర్ ధరలు ఆకాశన్నంటడంతో పేద ప్రజలు వాటిని కొనే పరిస్థితిలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కావునా అన్ని వర్గాల ప్రజలకు, యువతకు న్యాయం జరగాలంటే అది ఒక తేదేపాతోనే సాధ్యమని రానున్న 2024 ఎన్నికల్లో తేదేపాకు ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించుకోని నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని అలాగే బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వెల్కం ఫోటోస్టూడియో అల్తాఫ్, అత్తార్ ఆరిఫ్, టిప్‌టాప్ కలాం, అల్లబకాష్, జహీర్, గోకులదిన్నె మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి సేఫ్టీ లాకర్ విరాళం



**బనగానపల్లెరూరల్, డిసెంబర్25, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి బెంగుళూరు వాస్తవ్యులు బొమ్మిశెట్టి చిన్న చౌడయ్య, వారి సతీమణి లక్ష్మిదేవి దంపతులు ఆలయానికి రూ.1.30లక్షల విలువచేసే ఆరాడుగుల సేఫ్టీ లాకర్‌ను తమ వంతు విరాళంగా సోమవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.ఎల్.ఎన్.రామానుజన్‌కు అందజేశారు. ఈ మేరకు దాత దంపతులచే ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహింపజేసి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయం తరుపున దాత కుటుంబ సభ్యులను పూలమాలలు, శాలువలతో తగు విధంగా సత్కరించారు.

## 'భక్తిశ్రద్ధలతో క్రిస్‌మస్ వేడుకలు..'



**కొలిమిగుండ్ల, డిసెంబరు 25, ప్రభాతవార్త :** మండలంలోని వివిధగ్రామాలలో ప్రభువైన ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను సోమవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుండే ప్రార్థనామందిరాలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ఏసు ప్రభువు జన్మదినాన్ని తెలియజేసే పశువుల పాకశాలను ఏర్పాటుచేసి క్రిస్‌మస్ సంబరాలను జరుపుకున్నారు. మండలంలోని కల్వటాల, బెలుం, కొలిమిగుండ్ల, ఇటిక్యాల, నందిపాడు, అబ్దులాపురం, చింతలాయపల్లె, తదితర గ్రామాల్లో అర్ధరాత్రి దాటగానే భారీ కేకు కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అదే విధంగా కొలిమిగుండ్ల, బెలుం, నందిపాడు, తిమ్మనాయినిపేట, కనకాద్రిపల్లె, అంకిరెడ్డిపల్లె తదితర గ్రామాల్లోని సిఎస్ఐ, ఆర్‌సిఎం హోసన్నా, బేతనియ తదితర చర్చిల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అధ్వర్యంలో క్రిస్‌మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చర్చిల వద్ద భక్తులను అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నెహ్రూనగర్‌లో మహిళలకు భవిషత్తుగ్యారెంటీ సూపర్‌సిక్స్‌పథకాలపై ఇంటింటికి ప్రచారం

- బండి జయరాజు



**పగిడ్యాల, డిశంబరు 25, ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మహనాడు ప్రజావేదికలో ప్రకటించిన మహిళలకు భవిషత్తుగ్యారెంటీ సూపర్‌సిక్స్ పథకాలపై నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు బండి జయరాజు అధ్వర్యంలో సోమవారం పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లో ప్రచారం నిర్వహించారు. నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి అదేశాలమేరకు భవిషత్తుగ్యారెంటి పథకాల గురించి గ్రామ ప్రజలకు ఇంటింటికి తిరుగుతూ వివరిస్తున్నామనీ బండి జయరాజు అన్నారు. ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హేమసుందర్ రాజు, ఇమ్మడి రవిచౌదరి, బలిజ వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, తిక్కస్వామి, నరసింహా, దేవ, పాలమర్రి నాగరాజు, తెలుగుదేశంపార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## అంగన్వాడిల న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించాలి

- సిఐటియు



**పగిడ్యాల, డిశంబరు 25, ప్రభాతవార్త :** రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగనో మ్హన్‌రెడ్డి అంగన్వాడిల న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించాలనీ సిఐటియు జిల్లా నాయకులు భాస్కరెడ్డి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం క్రిస్టమస్ పండుగ సందర్భంగా సిఎం జగన్మోహన్‌రెడ్డికి జ్ఞానోదయం కలిగి అంగన్వాడీలమీద ప్రేమతో సమస్యలనుసమస్యలను పరిష్కరిస్తారనీ అశిస్తూ టెంట్లో కేక్‌కట్ చేసి నిరసన తెలిపారు. ఇప్పటికైనా సిఎం అంగన్వాడిల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తారనీ అశిస్తున్నామన్నారు. గర్భిణీ స్త్రీలను బాలెంతలను పసిపిల్లలను దృష్టిలోవుంచుకుని అంగన్వాడిలమీద కక్షసాధింపుచర్యలు మానుకొని న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించాలనీ భాస ్కరెడ్డిఅన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు కుర్షిద్‌బీ, నాగమణి, పద్మావతమ్మ, ప్రభాతమ్మ, వరలక్ష్మి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్ఫర్స్ పాల్గొన్నారు.

## ఏబిఎన్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు



**ప్యాపిలి డిసెంబరు25 ప్రభాతవార్త :** మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలోని కల్వరి ఏబిఎన్ చర్చిలో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ ప్రసాదరావు క్రిస్మస్ విశిష్టతను, ఏసు ప్రభువు భోధనలను వివరించారు. అనంతరం పేదలకు దుస్తులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి ఆవుల శ్రీను, కార్యదర్శి శ్రవణ్‌కుమార్, కోశాధికారి రాశిపోగుల నాగన్న, యూత్ కమిటి చైర్మన్ సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## బెలుం శింగవరంలో ట్రాక్టర్ రివర్స్ పోటీలు




**కొలిమిగుండ్ల, డిసెంబర్25, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలం బెలుం శింగవరం గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ట్రాక్టర్ రివర్స్ పోటీలను నిర్వహించారు. సోమవారం గ్రామ వైఎస్సార్‌సీపీ యువనాయకులు, ఉపసర్పంచ్ పేరం రామశంకర్‌రెడ్డి ఆధ్వర యంలో గ్రామంలోని ఎస్సీ కాలనీలో ట్రాక్టర్ రివర్స్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 20 మందికి పైగా యువకులు పాల్గొనగా మొదటి బహుమతి మునగాల వెంకటేష్ దక్కించుకున్నారు. ద్వితీయ బహుమతి నాగేశ్వరరావు, తృతీయ బహుమతి మునగాల నాగరాజు, చతుర్ధ బహుమతి కంబగిరిస్వామిలు గెలుపొందినట్లు నిర్వాహకులు పేరం రామశంకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో రామశంకర్‌రెడ్డి పాల్గొని క్రిస్మస్ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అద్దాల నాగేశ్వరరెడ్డి, వరద రాముడు, దస్తగిరి, ఈశ్వరయ్య, కంబగిరి, మునగాల పక్కీర, రాముడు, వరద రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**బేతంచెర్ల, డిసెంబర్25, ప్రభాతవార్త:** మండలంలోని క్రిస్టియన్ సోదరులు ఆయా చర్చిల్లో ఆదివారం అర్ధరాత్రి నుండి ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. సీఎస్ఐ, ఆర్‌సీఎం, హోసన్నా, బెత్లహం తదితర చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. క్రిస్టియన్ సోదరులు ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు చర్చిల్లో ఫాస్టర్లు లోకరక్షకుడై ఏసుప్రభు త్వరలోనే ఈ లోకానికి రానున్నారని వ్యాఖ్యానించడం జరిగింది. పలు చర్చిల్లో కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో ఫాస్టర్లు, క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు. అలాగే పలువురు రాజకీయ నాయకులు వారి వారి పార్టీ నాయకులు నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం జరిగింది.

# సర్వజన మానవాళికి శుభదినం..

**- మీ అందరి ఆశీర్వాదంలు మాపై ఉండాలి : ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి**




**నంద్యాల క్రైం, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ప్రపంచ సర్వజన మానవాళికి ప్రభువైన యేసు క్రీస్తు ఒక్కడే. ఆయన రాక యావత్తు జనావళికి పాప విమోచనానికి వచ్చాడని నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి పేర్కొనా న్నరు. సోమవారం నంద్యాల టీడీఆర్ చర్చిలో జరిగిన ప్రార్థన వేడులకు ఆయన హాజరయ్యారు. ముందుగా టీడీఆర్ అడ్‌హాక్ ఛైర్మెన్ కోలా ప్రసాద్, సంఘం అధ్యక్షుడు బోరెళ్ల ఇమ్మానియేలు, ఎనుబ్రరి రాజు, మల్లెంపల్లె రాజు, మాజీ గౌరవాధ్యక్షులు కనగరాజు, సరుగొండ క్రిష్టఫర్‌తో పాటు స్త్రీల సమాజం సభ్యులు ఆలయంలోకి వచ్చేముందు ఘనంగా స్వాగతం పలికి బొకేతో అభినందించారు. రెవ.విజయభాస్కర్ ఎమెల్యే గురించి మాట్లాడారు. మన ఆలయానికి ఎమ్మెల్యే రావడం ఎంతోసంతోషంగా ఉందని మరొకసారి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవుడి దయవల్ల మీ అందరికి ఆశీర్వాదరంతో మరొక్కసారి తెలుగు బాప్టిస్టు రక్షణాలయంకు రావడం ఎంతో శుభదినం అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమం ఎంతో కృషి చేశాడని తెలిపారు. మీ అందరి ఆశీర్వాదారాలు మాపై ఉండాలి. అందరూ బాగుండాలి అందులో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా తాను ఉండాలని దేవుడిని మనసారా కోరుకుంటున్నానని అనా న్నరు. సృష్టికర్త అయిన ఆదేవాది దేవుడైన యేసుక్రీస్తు మానవ రూపంలో కన్య మరియ గర్భాన పశువుల పాకలో బాలయేసుగా ఒక పవిత్ర హృదయంతో జని ్మంచిన జన్మదినం అన్నారు. చీకటి నిండిన ఈలోకంలో నింగి నుండి తారాదివికి దిగిన వేళ అని తెలిపారు. క్రీస్తు అందరిలో మానవత్వాన్ని, ప్రేమతత్వాన్ని తట్టి లేపి మేల్కొనిపి కరుణామూర్తిని నింపాడన్నారు. క్షమాగుణం ఆయుధంతో శాంతిదీపాన్ని వెలిగించి ప్రతి ఒక్కరి హృదయాల్లో క్రిస్మస్ వెలుగు నింపాడని అన్నారు. పాపాన్ని తొలగించడానికి అందరికి రక్షణ ఇవ్వడానికి లోకరక్షకుడైన యేసుక్రీస్తు జన్మించాడని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో క్రైస్తవ సోదరీ సోదరీమణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# యేసు బోధనలు అనుసరణీయం - కలెక్టర్ డా.జి.సృజన

**కర్నూలు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** క్రీస్తు బోధనలు అనుసరణీయమని, ఆయన చూపిన శాంతి మార్గం ఆచరణీయమని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు.. సోమవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా శాంతి కమిటీ సభ్యులు బిషప్ అమ్రోజ్, పాస్టర్ సుధాకర్ లు జిల్లా కలెక్టర్ డా.జి.సృజనను మర్యాద పూర్వ కంగా కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.. తొలుత క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని కర్నూల్ జిల్లా శాంతి కమిటీ సభ్యులు బిషప్ అమ్రోజ్, పాస్టర్ సుధాకర్ లు కలెక్టర్‌ను క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ప్రార్థ నలు నిర్వహించి మత పెద్దలు కలెక్టర్‌ను ఆశీర్వదించి మిఠాయిలు తినిపించారు.. తదనం తరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రేమ, జాలి, దయాగుణాలు కలిగి ఉండాలని ఆకాంక్షిం చారు. ఏమతం అయినా విశ్వశాంతినే కోరుతుం దన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ మాత్రమేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో కర్నూల్ జిల్లా శాంతి కమిటీ సభ్యులు బిషప్ అమ్రోజ్, పాస్టర్ తాతపుడి సుధాకర్, ఆంద్రూ, యేసు బాబు, ప్రార్థన మందిరం భాస్కర్ , బ్రదర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు...



# అత్యంత భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు



**నందికొట్కూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** పట్టణంలోని క్రిస్మస్ పండుగ సంధర్భంగా సి.యస్.ఐ.పునరుత్తాన ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. సోమవారం డీనరీ చైర్మన్ రెవ.నగ్రా మైకేల్ శ్యాంసుందర్‌బాబు వాక్య పరిచర్య చేసి క్రిస్మస్ సందేశం తెలిపి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవ.ఉత్తమ్ వరప్రెస్బిటర్, బి.జాన్, క్రిసోస్టం, , జయచంద్రబాబు సంఘ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

# చెన్నకేశవ స్వామి రథోత్సవానికి సర్వం సిద్ధం





**కర్నూలు రూరల్, డిసెంబరు 25, ప్రభాతవార్త** మండల పరిధిలోని గార్గేయపురం గ్రామంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్స వానికి సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ ఈఓ సీతారామిరెడ్డి, గ్రామపెద్దలు తెలిపారు. నేడు మంగళవారం ప్రతి ఏటా మాదిరిగానే స్వామి వారి రథోత్స వం శాస్త్రబద్ధంగా జరుగు తుందన్నారు. ప్రతి ఏడాది మార్గశిర మాసం నందు పౌర్ణమి రోజున మృగశిర నక్షత్రం నందు ఈ రథోత్స వం జరుగుతుందని గ్రామపెద్దలు తెలిపారు.

# దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ఐ రమేష్‌రెడ్డి**

**కొలిమిగుండ్ల, డిసెంబర్25, ప్రభాతవార్త:** ఇటీవల తరుచు చోటుచేసుకుంటున్న నాపరాతి గనులు, రైతుల పొలాల్లో బోర్ల వద్ద దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండల సరిహద్దు మండలమైన తాడిపత్రి మండలంలో నాపరాతి గనులు, రైతు పొలాలే లక్ష్యంగా దొంగలు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, మోటర్లు కాపర్ వైర్లు దొంగతనాలకు పాల్పడుతున్నారని ఎస్ఐ రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. దీంతో కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల్లో విస్తారంగా ఉన్న నాపరాతి గనులు, బోరు బావులు కలిగిన రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు నియంత్రించడానికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం మంచిదని సూచించారు. సంబంధిత గనుల యజమానులు విలువైన వస్తువులను పని ముగించుకుని ఇంటికి వచ్చే సమయంలో వెంట తెచ్చుకోవాలని సూచించారు. అనుమానం కలిగిన వ్యక్తులు పరిసరాల్లో కనపడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అవసరమైన మేరకు గనుల యజమానులు రాత్రి సమయంలో కాపలా వ్యక్తులను ఉంచుకోవాలని సూచించారు.



# జగన్ మామను నమ్మి మళ్లీ మోసపోకండి.. చంద్రబాబు తాత వల్లనే మీకు భవిషత్తు

**కోవెలకుంట్ల, డిశంబరు 25, ప్రభాతవార్త** ఒక చాన్సు పేరుతో మీ, మానందరి జీవితాలను చీకటి మయం చేసిన జగన్ మామయ్య నమ్మి మళ్లి మీరు అశీర్వదిస్తే ఇక భవిషత్తు అందకారముగా మారుతుందని మాజీ యంయల్ఎ బిసి జనార్ధనరెడ్డి అన్నారు. బాబు ష్యూర్టిగ్యారెంటీ కార్యక్రమంలో బాగంగా రెండవ రోజు కూడ పేరుసోమల్లో నిర్వహిం చారు. ఈసందర్భముఅక్కడి నాయకలు శంఖరరెడ్డి సురేష్‌రెడ్డి నేతీత్వంలో బారీ స్వాగతము లబిబించింది అనంతరము అయన ఇంటింటిక తిరుగుతూ మీరు ఒక్క సారి నిమ్మి ఓటు వేసినందుకు మీ భవిషత్తు అందకా రములోకి నెట్టారని చెప్పారు. ముఖ్యంగా అయన నిమ్మి మీ పిల్లలను బడికి పంపితే క్లీనింగ్ పేరుతో అమ్మవడి కోతలు విదించారని చెప్పారు. అలాగే ముందుకు అందరికి అని చెప్పి చివరకు ఒక్కరికి చాన్సు ఇచ్చారన్నారు. అందులో కూడా కోత విదించి సొమ్ము చేసుకుంటున్నారని చెప్పారు. గతంలో డీలరు రాత్రి వెల్లిన మనకు సరుకులు వేసేవారు కాని ఇంటింటిక పేరుతో వీదిలో నిలబెట్టి హరన్ కొట్టుతున్నారని అ పూట మీరు లేక పోతు అ నెలలో మీరు రేషన్ సరుకులు లేనటేల అన్నారు. అలాగే మీరు ఇవ్వాల్సిన కంది పప్పులు ఇతర సరుకులు బహిరంగముగా అటో వారు అమ్ముకుంటున్నారని చెప్పారు. వారిని ఎవరు పట్టుకోకూడదటా, ఎందు కంటే మనము ఏర్పాట్లు చేసిన కార్యక్రమము మనమే అహస్య పాలు చేసినట్లు అవుతుందని విజిలెన్సు ఇతర శాఖలకు ఉన్నతాదికారుల వద్ద నుండి అదేశాలు వస్తున్నాయని అరోపించారు. ఇదే మంటే నవరత్నాలు ఇస్తున్నామనే కుంటిబ సాకులు చెబుతున్నారని విమర్శించారు. అయితే మీరు మీకుటుంబాలు చంద్రబాబు తాను అశీర్వదిస్తే ఎలాంటి కోతలు లేకుండా మీకు అంద వలసిన పథకాలు. ఇంట్లో ఎంత మంది ఉన్న అందరికి చేరుతాయని చెప్పారు.,



# పట్టణంలో మితిమీరిపోతున్న.. రౌడిఇజం..!

- **: కత్తులతో దాడిలో ఇద్దరికి తీవ్ర గాయాలు**
- **: 5మందిపై స్థానిక పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేసిన బాధితులు**
- **: రక్తగాయాలతో అమలాపురం రఫిక్, ముక్రం హుసేన్**





**ఆత్మకూరు డిసెంబర్25, ప్రభాతవార్త:** పట్టణంలో మితిమీరి పోతున్న రౌడి ఇజానికి అమాయకమైన ప్రజలు బలి అవుతునే ఉన్నారు. సోమవారం పట్టణంలోని నంద్యాల టర్నింగ్ సమీపంలో బార్య భర్తల విషయంలో ఇరువర్గాల మద్య జరుగుతున్న సమస్యను మైనార్టీల పెద్దల సమక్షంలో పరిష్కరించుకునే విదంగా ముందుకు వెళ్తాంటే పట్టణా నికి చెందిన కొందరు రౌడిలు కత్తులతో దాడి చేసిన సంఘ ుటన ఆత్మకూరు పట్టణంలో హాల్‌చల్‌గా మారింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల టర్నింగ్ సమీపంలో చార్మినర్ హోటల్ పక్కన టీ హోటల్ నిర్వహిస్తున్న మహ్మద్ అమలాపురం రఫిక్, ముక్రం హుసేన్‌లపై కత్తులతో దాడి చేశారు. ఈ దాడిలో కత్తిపోట్లతో రక్తపు మరకలతో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మెరుగైన చికిత్స చేయించారు. అనంతరం మాపై దాడిచేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసి మాకు న్యాయం చేయాలని బాధితులు వాపోయారు. పట్టణానికి చెందిన కొందరు యువకులు రౌడిఇజంతో మితిమీరి పోయి కత్తులతో దాడి చేసిన సంఘటన ప్రజలను భయందోళనకు గురి చేస్తున్నారు.

# మానవ జ్ఞానంతో ఏమీ సాధించలేము.... దేవుడిచ్చిన జ్ఞానంతోనే అన్నీ సాధ్యం

- **క్రిస్మస్ వేడుకల్లో కతోలిక గురువులు**
- **క్రీస్తు సాధారణ జన్మం ఓ వరం**

**ఆదోనిలీగల్, డిసెంబర్25, ప్రభాతవార్త;** ఈ లోకంలో మానవులమైన మనం సొంత జ్ఞానంతో ఏమీ సాధించలేమని, దేవుడిచ్చిన జ్ఞానంతో సర్వం సాధించవచ్చని కర్నూలు కతోలిక గురువులు గుండ్రెడ్డి ఇన్నారెడ్డి, ఆదోని మండిగిరి బాలయేసు చర్చి విచారణ గురువు డీన్ కోల విజయరాజులు అన్నారు. క్రీస్తు జయంతిని పురస్కరించుకొని కోల విజయరాజు ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుడు మనిషిని తన రపంలో సృష్టించి అన్నీ ఇచ్చాడని, ఆయనకు కృతజ్ఞులుగా ఉండి విశ్వాసంతో జీవనం సాగించాలన్నారు. క్రీస్తు ప్రభు తన జన్మం ద్వారా పాపాన్ని, మరనాన్ని పూర్తిగా తుడిచి వేయడం జరిగిందన్నారు. చరిత్రకు క్రీస్తును ఆదర్శంగా తీసుకోవడం జరిగిందని, అది మానవులందరీ అదృష్టంగా భావించాలన్నారు. ఆది యందు ఒక వాక్కు ఉండెను ఆ వాక్యమే దేవుడని తెలిపారు. దేవాధిదేవుడు ఆ



జ్ఞానానుసారం మానవాళి కోసం తన కుమారుడిని ఈ లోకానికి పంపడం జరిగిందన్నారు. క్రిస్మస్ అంటేనే సంతోషం, ప్రేమ అన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు, కన్యస్త్రీలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**- సీఎస్ఐ చర్చిలో...**

పట్టణంలోని ఎస్‌కేడీ కాలనీ, విక్టోరియాపేటలో ఉన్న చర్చిల్లో రెవరెండ్ ఫాస్టర్ల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా బెరయా, సియోను, మహిమ, యేస్సయా తదితర చర్చిల్లో క్రీస్తు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ కేకును కట్ చేసి వేడుకలు ఘనంగా చేపట్టారు.



# నేటి నుండి ప్రారంభమయ్యే ఆడుదాం ఆంధ్ర క్రీడాటోర్నమెంట్‌ను విజయవతం చేయాలి

**పగిడ్యాల, డిశంబరు 25, ప్రభాతవార్త** పగిడ్యాల మండలంలో మంగళవారం 26నుండి 2024జనవరి 9వతేదీవరకు ఆడుదాం ఆంధ్ర క్రీడల టోర్నమెంట్‌ను విజయవంతం చేయా లనీ మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విద్యాధిఖాధికారి పి.సుభాన్ అన్నారు. సోమవారం పగిడ్యాల జెడ్పీపాఠశాల క్రీడామైదానం పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పగిడ్యాల గ్రామ సచి వాలయం -1,2,3 పరిధిలోని క్రీడాకారులకు పగిడ్యాల జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నెహ్రూనగర్ గ్రామ సచివాలయం-1,2, పరిధిలోని క్రీడాకారులకు జెడ్పీపాఠశాల నెహ్రూనగర్ క్రీడామైదానంలో, పాతము చ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి పరిధిలోని క్రీడాకారులకు ముచ్చుమర్రి జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో లక్ష్మాపురం గ్రామ సచివాలయం -1,2,3 పరిధిలోని క్రీడాకా రులకు ప్రాతకోట జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో నిర్వహించడం జరుగుతుంద న్నారు. గ్రామ సచివాలయ ప్రత్యేక అధికారులు సచివాలయ స్థాయి సిబ్బంది, గ్రౌండ్ ఇన్‌చార్జ్‌లతో సమన్వ యం చేసుకుని ఆడుదాం ఆంధ్రక్రీడాపోటీలను విజయవంతం చేయాలనీ ఎంపిడిఓ బివి.రమణ, ఎంఈఓ పి.సుభాన్ కోరారు. ఈ కార్యక్రమంలో పగిడ్యాల పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి పాల్గొన్నారు.



# అర్టిసి బస్టాండా.. బార్ అండ్ రెస్టారెంటా..?



**న ంద్యాల, డిశంబరు 25, ప్రభాతవార్తప్రతినిధి** అదికారములోకి వస్తే మద్యనిషేదము చేస్తామని ఎన్నో ప్రగల్బాలు పలికిన వైసిపి నాయకులు అటు తర్వాత ఇంటింటికి ఒక మద్యం షాపు అనే విదముగా అన్ని గ్రామాల్లో మద్య అంగలు వెలసిన చూస్తుఉన్నారు కాని ఏ నాడు వాటిని ఎత్తి వేయిద్దామనే అలోచన ఎవరికి రాలేదు. కాని అ పార్టి కార్యకర్తలకు బెల్టు షాపులు జీవనాదారముగా మారాయి. మద్యంషాపులు స్కూలు, దేవాలయాలకు ఎంతో దూరముగా ఉండాలిని నాటి గాందీమహాత్ముని కాలము నుండి నాయకులు కుప్పదంటు ప్రసంగాలు చెబుతారు కాని అచరణలోకి వచ్చే సరికి వారి ప్రసంగాలు గాలికి పోతున్నాయి. ఎన్నికల సమయంలో మాత్రమే వారికి మహిళలు గుర్తుకు వస్తారు అటు తర్వాత అవి గంగలో కలిసి పోతాయి. వాటిని ఏర్పాటకు వారే అనుమతులు ఇస్తున్నారు అందులో కూడ వారి పార్టిలకు చెందిన చోటా మోటా నాయకులు బెల్టు షాపులు ఏర్పాటు చేస్తున్నారు. చివరకు ప్రభుత్వం మద్య దుఖాణాల వద్ద కూడా వారి కార్యకర్తలే కిరానా దుఖాణాలు ఏర్పాటు చేసుకుని రాత్రి షాపులు మూసే సమయంలో వందల సంఖ్యలో మద్యం పక్కకు తీయించి ఉదయము వాటిని ద్వారా వ్యాపారులు చేస్తున్నారు. రాత్రి సమయాల్లో గుడులో బస్టాండులోమద్యం ప్రియులు విచ్చల విడి మద్యం సేవించి అక్కడే వాటి మూలాలను కూడా వదిలి వేయము బస్టాండు పరిసర ప్రాంతాలోకి ప్రయానికులు రావలంటేనే బయపడుతున్నారు. దానికి తోడు వైసిపి అదికారములోకి వచ్చిన పిదప మద్యం శాఖను రెండుగా చీల్చి స్పెషల్ ఎంపోర్సు మెంటుగా నామకరణము చేశారువారిని గ్రామాల మీదికి వదలారు. కాని వరాఉ ఎక్కడ ఏ పని చేసిన దాఖనాలు లేవనే వాదనులు ఉన్నాయి. దానికితో వారే అన్న గ్రామాల్లో బెల్టు షాపులు ఏర్పాటు చేయించి నెలలా మామూళ్లు వసూలు చేసుకుంటున్నారు. బస్టాండులో మద్యం సేవించి అక్కడే గ్లాసులు, సీసాలు వదలి వేస్తున్న సంఘనలు పాణ్యం మండలంలోని భూపనపాడు నిత్యము చోటు చేసుకుంటుది. అక్కడే ఒక దేవాలయం ఉంది. కాని ఎవరు అ దేవాలయం గురించి కాని బసా ్టండు గురిచ్చిఇ కాని పట్టించుకోరు. ఒక వేళ దానికి గురించి ఎవరైన నిక్కఇత అదికారి పట్టుకుంటే వాడు మన కర్యకర్తనే వదిలివేయండి అంటు పదుల సంఖ్యలో పోన్ మ్రోగుతుండటముతో వారు పట్టించుకోలేదు. మద్యం బెల్టు షాపులు ఎక్కడ ఏరా ్పటు చేసుకున్న కనీసము బస్టాండు, గుడిలను అయినవదిలాలని ప్రజలు కోరుతున్నారు.



# ఏసు క్రీస్తు మార్గం అందరికి అదర్శం

**-ఎంఎల్ఎ రాంభూపాల్‌రెడ్డి**




**నందా ్యల డిశంబరు 25, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రవ్యాప్తముగా క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 24వ తేది అదివారము అర్ధరాత్రి నుండి అన్ని చర్చల్లో భక్తి శ్రద్దలతో ప్రార్థనలు నిర్వహించారు. అలాగే సోమవారము ఉదయం నుండి సాంత్రము వరకు ప్రార్థనలు చేశారు ఈ వేడుకలకు అన్ని పార్టిల నాయకులు, ఎంఎల్ఎలు హాజరై క్రైస్తవులకు శుబాకాంక్షలు తెలిపారు. కొందరు ఎంఎల్ఎలు ప్రార్థనల్లో పాల్గొన్ని బైబిల్ పఠనము కూడ చేశారు అందులో బాగంగా పాణ్యం ఎంఎల్ఎ కాటసాని రాంభూపాల్‌రెడ్డి నియోక వర్గంలోని పలు చర్చిల్లో 24రా త్రి, 25 పగలు కూడా పాల్గొని క్రీస్తు సందేషము అందించారు. ఈసందర్బముగా పాదర్ల్లు అయనను శాలువలు కప్పిసన్మానించారు.

# యేసుక్రీస్తు జననం ప్రపంచానికే శాంతి సమాధానం

**- క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న తిక్కారెడ్డి**



**రచ్చుమర్రి(మంత్రాలయం), డిసెంబర్ 25, ప్రభాతవార్త:** యేసుక్రీస్తు జననంతో ప్రపంచానికే శాంతి సమాధానం దొరికిందని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఉన్న సిఎస్ఐ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ యేసుక్రీస్తు వారి కృప, కనికరం, ప్రేమ, దయ భూమిపై ఉన్న సమస్త జనులకు ఉండాలని తెలిపారు. రాబోయే రోజుల్లో క్రైస్తవ సోదరులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ము ందుగా క్రైస్తవ సోదరులకు క్రీస్తు జన్మదినం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అ దేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘకాపరి జయరాజు, టిడిపి నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి యేసేపు, మధు, రాముడు, కాశీం, ఉరుకుందు, ఇమ్మానుయేలు, తిక్కన్న, చిన్నోడు, హుసేని, సుధాకర్, నాగరాజు, అనిల్, బంద్రాల నరసింహులు, జంగం మర్రిస్వామి, చావడి వెంకటేష్, గువ్వల భీమన్న, జెట్టి వీరేష్, బొజ్జప్ప సంఘపెద్దలు ప్రసాద్, మార్క్, దేవమణి, బొజ్జప్ప, తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపలో ఎమ్మెల్యే ముందు గ్రామస్తులు మొరపెట్టుకున్నా.. పెడచెవిన పెట్టిన ఎమ్మెల్యే

**- టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ**

**ఆదోని రూరల్, డిసెంబరు 25, ప్రభాతవార్త** మండల పరిధిలోని సంతెకూడ్లూరు గ్రామంలో ఎస్‌సి కాలనీలో రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉందని, గ్రామస్తులు నీటితో తల్లడిల్లుతునా ్నరని పక్క ఊరి క్యాంపు నుండి నీళ్ల దాహం తీర్చుకుంటున్నామని వైసిపి ప్రభుత్వం, ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మా భాదలు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. సోమవారం మండల పరిధిలోని సంతెకూడ్లూరు గ్రామంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఎస్‌సి కాలనీలో రోడ్లు, తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారని అలాగే డ్రైనేజీ కాలువలు సరిగా లేకపోవడంతో అనారోగ్యాలతో భాద పడాల్సి వస్తుందని ఆ గ్రామప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. మా గ్రామం నందు నీటి సమస్య ఉన్నందున మా గ్రామ సమీపాన ఉన్న క్యాంపు నుండి నీరు తెచ్చుకోవాల్సి వస్తుందని ప్రజలు తల్లడిల్లిపోతున్నా ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పట్టించుకోవడం లేదని గ్రామస్తులు గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నా పెడచెవిన పెట్టారని గ్రామస్తులు తెలియజేశారన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే.ప్రభుత్వ ఉన్నతాధికారులు రోడ్లు, నీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. తెదేపా అధికారంలోకి వస్తే పేదప్రజల కష్టాలు తీరుతాయన్నారు. 2024ఎన్నికల్లో వైసిపిని గద్దె దింపి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మురళీ, రాఘవరెడ్డి, సిద్ద, మారెన్న, భరత్‌కుమార్, బాబురావు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ ప్రత్యేక ప్రార్ధనల్లో తిక్కారెడ్డి

**- క్రైస్తవ సోదరులకు నాయకుల క్రిస్మస్ శుభాకాంక్షలు**



**పెద్దకడబూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పెద్దకడబూరులో సోమవారం సాయంత్రం జరిగిన క్రిస్మస్ వేడుకల ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి,, అధికార ప్రతినిధి రమాకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి, సీనియర్ నాయకులు యేసేపు, దశరథరాముడులు పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సిఎస్ఐ.ఆర్‌సిఎం చర్చిల్లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొని క్రీస్తు ఆశీర్వాదం తీసకున్నారు. ఈ సందర్భంగా ఫాదర్‌లకు శాలువా కల్పి సన్మానించారు. క్రీస్తుకృప మనరాష్ట్రం, నియోజకవర్గంపై ఉండాలని కోరారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న సినీనటి హరితేజ



**మంత్రాలయం, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘ వేంద్రస్వామిని సినీనటి హరితేజ సోమవారం దర్శించుకున్నారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొనిమంగళ హారతులి చ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబు దేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు వీరివెంట పిఆర్ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి, ప్రకాష్‌స్వామి, పవన్‌స్వామి, భీమాస్వామి ఉన్నారు.